# INDIAN COUNCIL OF MEDICAL RESEARCH

Department of Health Research – Ministry of Health & Family Welfare Government of India

**<u>Media report "DG ICMR's visit to NIN, Hyderabad"</u>**

**(Syed Adil Shamim Andrabi)**
Information Interface Officer

# ***Preface***

*The PR Unit/PRO office of ICMR since last one and half years have reached from (where is ICMR located) to (everyday mention of ICMR and DG ICMR in National Media). This change from where to why signifies the media visibility and importance of our organization within this stipulated time duration.*

*Every week Indian Council of Medical Research and Director General ICMR are mentioned by dozens of daily news papers, periodicals and magazines including online editions.*

*This report features the media/news coverage provided to the "DG ICMR's visit to NIN, Hyderabad" regarding 5th IUPHAR WORLD CONFERENCE ON THE PHARMACOLOGY (WCP) OF NATURAL PRODUCTS 2019, INDIA & 51st Annual conference of Indian Pharmacological Society (IPS) 5th Dec to 7th Dec, 2019 by regional and local news media of Telangana State such as Telangana Today, Hans India, Namaste Telangana among others.*

***Syed Adil Shamim Andrabi***

*Information Interface Officer/PRO*

*ICMR Hqrs, New Delhi*

## ICMR to help State in fighting dengue demon

December 6, 2019/Hans India

Indian Council of Medical Research (ICMR) has come forward to extend help to the State government in reducing mortality rate in dengue cases. The council also decided to establish a model unit in Greater Hyderabad to tackle the epidemic. ICMR Director General Balram Bhargava called on Governor Tamilisai Soundararajan at the Raj Bhavan here on Friday. On the request of the Governor, the ICMR official said that one Nodal officer from Telangana will be appointed to coordinate with the research institute which will also help promote research and vaccine development and treatment, reduction in source of mosquito breed and creation of awareness to public and medical fraternity in the State. The Governor and Director also discussed the adoption of Sri Lankan model which helped to curtail mortality due to dengue in Hyderabad with the help of ICMR on experiment basis. Bhargava also informed the Governor the research in the modification of genetics in mosquitoes so that the virus is killed by biological control.

## Governor discusses steps to control Dengue in Telangana

December 7, 2019/Telangana Today

Governor Tamilisai Soundararajan discussed pertinent issues related with dengue fever in the State with the Director General of **Indian Council of Medical Research (ICMR)** Dr Balram Bhargava here on Friday. According to a Raj Bhavan communiqué, Dr Balram Bhargava, Dr K Shankar, Director, Institute of Preventive Medicine, R Amar Singh, Additional Director (Malaria); Nagaiah, Deputy Director (Malaria); and Saidulu, Consultant for Malaria were among the officers who called on the Governor. It was suggested to reduce mortality in dengue cases in State by establishing a model unit of ICMR at GHMC or in medical institutions to tackle it. It was also advised to identify one Nodal Officer from Telangana to coordinate with the Director of ICMR and for establishment of ICMR in Telangana with support of the Telangana government. Other proposals include, research and vaccine development, and treatment, reduction in source of mosquito breed, and, creation of awareness to public and medical fraternity in Telangana State. The Srilankan model, which helped to curtail mortality due to dengue will be explored in Hyderabad, with the help of ICMR on experiment basis.

## 'Government working to revive primate testing': Professor Balram Bhargava

December 7, 2019/The New Indian Express

Director General of **Indian Council of Medical Research (ICMR)** Prof Balram Bhargava on Friday said that the government is working on reviving testing of drugs on primates in the country. Speaking at the inaugural ceremony of the fifth 'IUPHAR World Conference' at the National Institute of Nutrition, he said this practice would help in speeding up drug discovery work in the country. Prof Bhargava also spoke on the various research works being taken up in the country on developing drugs out of traditional medicines like turmeric.

## [We should focus on herbal medicines: ICMR DG](#)

December 7, 2019/Telangana Today

Director General, **Indian Council of Medical research (ICMR)**, Dr Balram Bharava on Friday said that the India needs to do a lot to catch-up with China, in terms of developing herbal medications for various kinds of ailments. Speaking in the inaugural function of World Conference of Natural Products at National Institute of Nutrition (NIN), the DG acknowledged that the country has made huge strides in developing generic drugs but has not been able to replicate the same in the field of phyto-pharmaceuticals, which are popularly known as herbal medicines.

"With the recent law related to phyto-pharmaceuticals approved by USFDA in 2005 and by GOI in 2015-16, we have to catch up for lost time and use the phyto-pharmaceuticals to develop new drugs for various ailments. China has done phenomenally well since 2007 in this field and has managed to get 15 products licensed," he said. Another major theme to be featured in the conference is ageing and effect of natural products on the molecular aspects. The molecular knowledge of how ageing can interact with disease, and the effects of food. In addition, the regulatory constraints which are totally different for food/additives/cosmetics/pharmaceuticals will be discussed. Over 1,000 delegates with many international speakers from United Kingdom, France, USA, Switzerland, Germany, Brazil, Japan, China and, the scientists from ICMR, CSIR, DBT, DST, INSA, DRDO, AYUSH, FSSAI, ICAR, MoEF& CC are participating in the conference.

Namaste Talangana (newspaper)
December 7, 2019

# డెంగీ నియంత్రణపై గవర్నర్ సమీక్ష

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో డెంగీ విస్తరించకుండా చేపట్టాల్సిన నియంత్రణ చర్యలపై శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. దోమల కారణంగా విస్తరించే డెంగీ, మలేరియా వ్యాధుల నియంత్రణకు ఢిల్లీలోని ఐసీఎంఆర్ సాయంతో ప్రయోగాత్మక చర్యలు చేపట్టాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని వైద్యశాలల్లో ఐసీఎంఆర్ మోడల్ యూనిట్‌ను ఏర్పాటుచేయాలన్నారు. రాష్ట్రంలో డెంగీ మరణాలు చోటుచేసుకుంటున్నాయని, శ్రీలంక తరహాలో ప్రయోగాత్మకంగా హైదరాబాద్‌లో పరిశీలన చర్యలు చేపట్టాలన్నారు. పరిస్థితిని అరికట్టేందుకు పరిశోధన, వ్యాక్సిన్ అభివృద్ధి, చికిత్సలో వినూత్న విధానాలు, వంటివి హైదరాబాద్‌లో చేపట్టి, తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయాలని గవర్నర్ సూచించారు. సమావేశంలో ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ బలరామ్‌భార్గవ్, ఐపీఎం డైరెక్టర్ శంకర్, మలేరియా విభాగం అదనపు డైరెక్టర్ ఆర్ అమర్‌సింగ్, డిప్యూటీ డైరెక్టర్ నాగయ్య, గవర్నర్ కార్యదర్శి సురేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**అధికారులతో మంత్రి ఈటల సమీక్ష**

ప్రజారోగ్య సంబంధిత అంశాలపై రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ చేసిన సూచనలు, ఇతర అంశాలపై వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖల మంత్రి ఈటల రాజేందర్ ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బీఆర్కే భవన్‌లోని తన కార్యాలయంలో వైద్యారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఏ శాంతికుమారి, ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ జీ శ్రీనివాసరావు, డీఎంఈ, టీవీవీపీ కమిషనర్ కే రమేశ్‌రెడ్డితో సమావేశమైన మంత్రి పలు అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగానే గవర్నర్ గురువారం అధికారులతో చేపట్టిన చర్చల ఆధారంగా తెలంగాణలో ఆరోగ్యశ్రీ పథకంతోపాటు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఎలా ఉపయోగించాలన్న దానిపై ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో వివరంగా చర్చించడంపై సమీక్షించారు. గవర్నర్ చేసిన సూచనలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల ప్రకారం విధివిధానాలను నిర్ణయించాలని మంత్రి ఈటల పేర్కొన్నారు.



శుక్రవారం రాజ్‌భవన్‌లో ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ బలరామ్ భార్గవ్‌తో సమావేశమైన గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్

Eenadu (newspaper)
December 7, 2019

Eenadu 7-12-19

# బ్యాక్టీరియాతో వైరస్‌కు అడ్డుకట్ట

◆ డెంగీ దోమలపై ప్రయోగం ◆ భారతీయ వైద్య పరిశోధన మండలి వినూత్న కార్యాచరణ

◆ తెలంగాణలో అమలుచేయడంపై చర్చ ◆ గవర్నర్ సమక్షంలో వైద్యాధికారులతో ఐసీఎంఆర్ డీజీ భేటీ



గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌తో భేటీ అయిన ఐసీఎంఆర్ డీజీ బలరాం భార్గవ

ఈనాడు, హైదరాబాద్: డెంగీ కారక వైరస్ సోకిన వ్యక్తిని దోమ కుట్టినప్పుడు.. ఆ వైరస్ దోమలోకి ప్రవేశించి మరో వ్యక్తిని కుట్టడం ద్వారా వారిలోనూ దానిని వ్యాపింపజేస్తుంది. డెంగీ వ్యాప్తిలో ఇదే ప్రధానం. దోమల్లో వైరస్‌ను నిర్మూలించడం ద్వారా డెంగీని అడ్డుకోవచ్చునేదానిపై తాజాగా శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తున్నారు. ఈ ప్రయోగాల్లో పురోగతి సాధించినట్లు భారతీయ వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ బలరాం భార్గవ వెల్లడించారు. రాజ్‌భవన్‌లో శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సమక్షంలో వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో జరిగిన భేటీలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సమావేశంలో గవర్నర్ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ సంచాలకులు డాక్టర్ శంకర్, మలేరియా అదనపు సంచాలకులు డాక్టర్ అమరోసింగ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో డెంగీ జ్వరాల బారిన పడి పెద్దసంఖ్యలో ప్రజలు ఆసుపత్రుల పాలయ్యారని, ఈ వైరస్‌ను నివారించడంలో చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలివ్వాల్సిందిగా గవర్నర్.. ఐసీఎంఆర్ డీజీని కోరారు. ఈ విషయంలో ఐసీఎంఆర్‌తో సమన్వయం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. ఈ సందర్భంగా బలరాం భార్గవ తమ పరిశోధనల్లోకి ముఖ్యాంశాలను వెల్లడించారు.

◆ 'ఒబాచియా' అనే బ్యాక్టీరియాతో కూడిన దోమలను అధునాతన బయోటెక్నాలజీ విధానాల ద్వారా ఉత్పత్తి చేస్తారు.

◆ దోమలోకి చేరిన 'ఒబాచియా' బ్యాక్టీరియా డెంగీ కారక వైరస్‌ను నిర్మూలిస్తుంది.తద్వారా ఆ దోమ కుట్టినా వైరస్ ఇతరులకు వ్యాప్తిచెందదు.

◆ ఈ బ్యాక్టీరియా ఉన్న దోమలు ఇతర దోమలతో కలవడం ద్వారా వాటిల్లోనూ ఇదే బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. ఫలితంగా డెంగీ వైరస్ వ్యాప్తిని అడ్డుకున్నట్లు అవుతుంది.

◆ శ్రీలంకలో ఇదే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయడం ద్వారా డెంగీ వ్యాప్తిని అడ్డుకోవడంలో పురోగతి సాధించాం.

◆ తెలంగాణలోనూ ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయడానికి అవసరమైన సహకారాన్ని అందించాలని బలరాం భార్గవ కోరారు.

Eenadu (newspaper)
December 7, 2019

# నూతన ఔషధాల ఆవిష్కరణలో వెనుకబాటు

## కేంద్ర ఆరోగ్య పరిశోధన శాఖ కార్యదర్శి ఆచార్య బలరామ్ భార్గవ




ప్రొ.మైఖేల్‌కు అవార్డు అందజేస్తున్న ప్రొ.బలరామ్ భార్గవ, చిత్రంలో ఎడమ నుంచి డా.వై.కె.గుప్తా, ప్రొ.ఇంగాల్ఫ్, డా.దినేష్‌కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: నూతన ఔషధాల ఆవిష్కరణలో వెనుకబాటులో ఉన్నామని కేంద్ర ఆరోగ్య పరిశోధన శాఖ కార్యదర్శి ఆచార్య బలరామ్ భార్గవ అన్నారు. పరిశోధనలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్)లో ఫార్మలజీ ఆఫ్ నేచురల్ ప్రొడక్ట్స్‌పై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సులో భాగంగా శుక్రవారం రెండో రోజు ఎన్ఐఎన్, ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ బేసిక్ అండ్ క్లినికల్ ఫార్మకాలజీ(ఐయూపీహెచ్ఏఆర్), ఇండియన్ ఫార్మకోలాజికల్ సొసైటీ(ఐపీఎస్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బలరామ్ భార్గవ ముఖ్య అతిథిగా మాట్లాడారు. భారతదేశంలోని ఔషధ మొక్కలపై సమగ్ర పుస్తకాన్ని తయారు చేస్తున్నట్లు ప్రకటించారు. గౌరవ అతిథులుగా రైతులు రజిత, చిన్నికృష్ణన్(గంగరాం) హాజరై మాట్లాడుతూ రసాయనాలు లేని వ్యవసాయం చేయాలని సూచించారు. ఎన్ఐఎన్ సంచాలకులు డా. హేమలత మాట్లాడుతూ ఎన్ఐఎన్‌లో జరుగుతున్న పరిశోధనలను వివరించారు. ఆచార్య కె.పి.భార్గవ జీవితకాల సాఫల్య పురస్కారాన్ని ఐయూపీహెచ్ఏఆర్ కార్యదర్శి ప్రొ.మైఖేల్ స్పెడ్డింగ్‌కు అందజేశారు. డా.దినేష్‌కుమార్, ప్రొ.ఇంగాల్ఫ్, డా.బి.కర్ణకుమార్, డా.శివప్రకాశ్, ప్రొ.ఇగ్బాల్, డా.వై.కె.గుప్తా ప్రసంగించారు. కార్యక్రమంలో సునీత తదితరులు పాల్గొన్నారు.

Eenadu 7-12-19

Namaste Telangana (newspaper)
December 7, 2019

Namaste Telangana 7-12-19

# సహజ ఉత్పత్తులతో ఆరోగ్య సంరక్షణ

- వాడకంలో చైనా ముందంజ
- ఐసీఎంఆర్ డైరెక్టర్ ప్రొ.బలరాం భార్గవ్



సదస్సును ప్రారంభిస్తున్న ప్రొ.బలరాం భార్గవ్, శాస్త్రవేత్తలు

తార్నాక : ఆరోగ్యమైన సమాజం కోసం సహజ ఉత్పత్తులను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్ ప్రొ.బలరాం భార్గవ్ పిలుపునిచ్చారు. తార్నాకలోని జాతీయ పౌష్టికాహార సంస్థ(ఎన్ఐఎన్)లో ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం సహజ ఉత్పత్తులు–మాలిక్యులర్ టార్గెట్స్ నుంచి థెరపీ వరకు అనే అంశంపై సాగుతున్న అంతర్జాతీయ సదస్సును శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా పౌష్టికాహారాలు కలిగిన ఆహారాన్ని తీసుకొనే సాంప్రదాయ ఆహారానికి పునాదులు వేసేదన్నారు. కానీ రోజురోజుకు సాంప్రదాయ ఆహారాన్ని విస్మరించి పాశ్చాత్య ఆహారానికి అలవాటు పడి చిన్న వయస్సులో పెద్దవారిగా కన్పించడంతోపాటు, వృద్ధాప్యంలో అనేక ఆరోగ్య సమస్యలు వెంటాడడంపై ఆందోళన వ్యక్తం చేశారు. వయస్సు మీద పడిన తర్వాత వృద్ధుల కోసం సహజ ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ సందర్భంగా ఇండియా–చైనా దేశాల మధ్య పరస్పర సహకారంతో అనుసంధానంగా పరిశోధనలు కొనసాగించాలని కోరుతూ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. అనంతరం ఎన్ఐఎన్ డైరెక్టర్ డా.ఆర్.హేమలత మాట్లాడుతూ సహజ ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. ఆ దిశగా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు 32 దేశాల నుంచి వచ్చిన 110 మంది శాస్త్రవేత్తలు హాజరయ్యారు. వివిధ పోస్టర్ ప్రదర్శనలను ప్రదర్శించారు.

Andhra Jyothi (newspaper)
December 7, 2019

Andhra Jyothi 7-12-19

www.andhrajyothy.com

# ఔషధ మొక్కలతో ప్రయోజనం

## ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బలరాం భార్గవ్



సేంద్రియ రైతులు రజిత, చిన్నికృష్ణలకు మెమెంటోలను అందజేస్తున్న నిర్వాహకులు

హైదరాబాద్ సిటీ, డిసెంబర్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి సిద్ధంగా లభించే ఔషధ మొక్కలతో ఎంతోప్రయోజనం ఉంటుందని, వీటిని కాపాడేందుకు సమాజంలోని అన్నివర్గాల ప్రజలు కృషి చేయాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)డైరెక్టర్ జనరల్ డాక్టర్ బలరాం భార్గవ్ అన్నారు. సికింద్రాబాద్ తార్నాకలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)లో నిర్వహిస్తున్న సదస్సు రెండోరోజులో భాగంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ బేసిక్ అండ్ క్లినికల్ ఫార్మకాలజీ (ఐయూపీహెచ్ఏఆర్) జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ మైఖేల్ స్పీడింగ్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్న అనేక రకాల హెర్బల్ ఉత్పత్తులకు క్రమబద్ధీకరణ(రెగ్యులేటరీ) లేదని, తద్వారా వాటిని వాడుతున్న ప్రజలు కొంత అయోమయానికి గురవుతున్నారన్నారు. మార్కెట్‌లోకి వస్తున్న క్రమబద్ధీకరణ లేని హెర్బల్ ఉత్పత్తులను క్రమబద్ధీకరించాలని సూచించారు.

సేంద్రియ ఎరువులతో సాగు చేస్తే అధిక లాభాలు గడించవచ్చని యాదాద్రి జిల్లా పెద్దకొండూర్ రైతు రజిత అన్నారు. సేంద్రియ ఎరువులపై సుభాష్ పాలేకర్ రాసిన పుస్తకాన్ని చదివి తాను పంటలను సులభతరంగా పండిస్తున్నానని చెప్పారు. రైతులు రసాయన మందులకు దూరంగా ఉండి, సేంద్రియ ఎరువులతో పంటలు పండించాలని నిజామాబాద్‌కు చెందిన రైతు చిన్నికృష్ణ అన్నారు. సేంద్రియ ఎరువుల మాదిరిగా సంప్రదాయ, వనమూలికలతో తయారు చేసే మందులు శరీరానికి ఎలాంటి హానీ చేయవన్నారు. అనంతరం సైంటిస్టులు ప్రొఫెసర్ మైఖేల్ స్పీడింగ్‌తోపాటు మరో ఇద్దరికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు అందజేశారు. సదస్సులో ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.హేమలత, సదస్సు ఆర్గనైజింగ్ డైరెక్టర్ డాక్టర్ దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

With regards,

Syed Adil Shamim Andrabi
Information Interface Officer/PRO
Indian Council of Medical Research
Department of Health Research
Ministry of Health and Family Welfare
proicmr@gmail.com,
syed.adil@icmr.gov.in
Ext. 286, Phone. 26589130

Dr. SubbaRao M Gavaravarapu
Scientist E
National Institute of Nutrition (NIN)
Indian Council of Medical Research
9701933391